కథ



# మేరా ఇండియా!

ఉషాలావణ్య

"హలో! 4520434?"
"యా!"
"దీపిజ్ అనసూయ కాలింగ్.."
"యస్ మేడమ్?"
"ఈ రోజు పేపర్లో మీ అడ్వర్టయిజ్‌మెంట్ చూసానండీ. సెల్యులర్ ఫోన్ కనెక్షన్ కావాలి. పర్టిక్యులర్సు చెబుతారా?"
"ఏది మేడం, ప్రీపెయిడా పోస్టు పెయిడా?"
"ప్రీపెయిడే!"
"మీ దగ్గర సెల్లుందా? అదీ కొంటారా?"

"ఉందండీ, ఫిలిప్సు స్పార్క్! ప్రీపెయిడ్ విత్తెస్టీడీ కావాలి."

"ఓకే!.. విత్ థవుజండ్ రూపీస్ కూపన్ అయిదొందలు యాక్టివేషనుకి, అయిదొందలు టాక్ టైం వుంటుంది. అవుట్ గోయింగ్ నాలుగు.. ఇంకమింగ్ రెండు! ఐయస్‌డి ఫెసిలిటీతో మరో ప్లానుంది. దానికి థవుజండ్ ఫయివు కూపను తీసుకోలి..."

"యస్‌టిడి చాలు. ప్రొసీజర్ ఏంటి? స్కీం వివరాలు టారిఫ్ ప్లాన్ గట్రా మీరే ఎవరినైనా పంపించి యిస్తారా.. నేనే రావాల్సి వుంటుందా?"

"సారీ మేడం. ప్రస్తుతం మా దగ్గర కూపన్లు లేవు. యస్పీజీ బోర్డు ఉన్న ఏ షాపుకి వెళ్లినా యిస్తారు. వాళ్లే యాక్టివేషనుకి కూడా ఏర్పాట్లు చేస్తారు. జస్ట్... ఫిఫ్టీన్ మినట్స్ పని!"

"టినగర్ ఏరియాలో ఎక్కడ దొరుకుతాయో చెప్తారా.. నేను ఎక్కువ తిరిగే పని లేకుండా!"

"ఓ...కే..! టినగర్!?.. అక్కడ ట్రాన్స్ వరల్డుంది మేడం. అక్కడ ట్రై చేయండి."

"ఓ.కె. థ్యాంక్యూ.."

"వెల్కం."

000

"ఎక్స్క్యూజ్ మీ. నాకు యస్పీజీ ప్రీ-పెయిడ్ గోల్డ్ కూపన్ కావాలి."

"రీఛార్జింగ్ కూపనా, మేడం?"

"కాదు. కనెక్షన్ తీసుకోవాలి మొదట."

"సెల్ తెచ్చారా?"

"లేదే..."

"సెల్ తెస్తేనే సిమ్.కార్డు యివ్వడం కుదురుతుంది, మేడం."

"ఇప్పుడే తెస్తాను. మొత్తం ఎంతవుతుందో చెప్పండి."

"తీసుకురండి మేడం... చెప్తాను."

"కరెక్టు అమౌంటు చెప్తే ఒకేసారి డబ్బు తేవడంకూడా వీలుంటుంది కదా!"

"జస్ట్ ఎ మోమెంట్ మేడం..."

ఈ చెంపన ఒకటి.. ఆ చెంపన ఒకటి ఫోన్లతో 'హల్లో', 'యా మేడమ్', 'నో.. మేడమ్', 'సారీ మేడమ్'లతో అష్టావధానంలాంటిది చేస్తూ

అదే ఫోజు కంటిన్యూ చేస్తూ చెప్పింది..

"యస్ మేడం! ప్రిపెయిడ్ విత్తెస్టీడీ థవుజండ్ ఫయివ్.."

"పదిహేనొందలు!"

"అవును."

"ఇప్పుడే యస్పీజీతో మాట్లాడి వాళ్లు డైరెక్టు చేస్తేనే మీ షాపుకి వచ్చాను. వాళ్లు చెప్పటం థవుజండ్ కూపను కొంటే అయిదొందలు యాక్టివేషన్‌కి పోనూ అయిదొందలు టాక్ టైం వుంటుంది... మీరు థవుజండ్ ఫయివ్ అంటున్నారు!"

"అది సిల్వర్ కార్డు!.. నైన్నయిన్టీనైన్ కూపనది!"

"యస్‌టిడి కావాలంటేనే వెయ్యి రూపాయల కూపన్ కొనమన్నారే! అయిదొందలకి 30 రోజుల వాలిడిటీ పీరియడ్ వుంటుంది. ఆ తర్వాత అయిదొందల కూపనుతో రీఛార్జి చేసుకోవాలి అన్నారు!"

"ఓకే. అయ్ విల్ చెక్కిట్ ఎగైన్ మేడం. ప్లీజ్ వెయిట్."

...

"సారీ మేడం.. మీకెవరో రాంగ్ ఇన్ఫర్మేషన్ యిచ్చారు. యస్‌టిడి కావాలంటే థవుజండ్ ఫయివ్ కూపనే కొనాలి. థవుజండ్ కాదు. థవుజండ్ విల్‌బి ఫర్ యాక్టివేషన్.. అండ్ యువర్ టాక్ టైం విల్బి ఫయివ్!"

"ప్రీవియస్ బ్యాలన్సేమైనా వుంటే రీ చార్జ్ చేసిన మొత్తానికి కలుపుతారా?"

"యా..యా"

"సరే ప్రీపెయిడ్ గోల్డే యివ్వండి. లీఫ్‌లెట్ అండ్ టారిఫ్ ప్లాన్‌కూడా..."

"సారీ మేడం.. మా దగ్గర కూపన్లు మాత్రమే వున్నాయి. టారిఫ్ ప్లాన్ కూడా..."

"సారీ మేడం... మా దగ్గర కూపన్లు మాత్రమే వున్నాయి. టారిఫ్ ప్లాన్ అవీ కావాలంటే మీరు కస్టమర్ కేర్ సెంటర్‌కే వెళ్లాలి."

"సరే కూపన్ యివ్వండి."

000

"98410 12345"

"వెల్కం.. టు యస్పీజీ సెల్యులర్ కనెక్షన్స్! మే అయ్ హెల్ప్‌యు?"

"థ్యాంక్యూ. దీసీజ్ అనసూయ కాలింగ్..."

"యస్.. మేడం"

## ఇమేజే అడ్డం!

ఆ మధ్యెప్పుడో విక్టరీ వెంకటేశ్, మెగాస్టార్ చిరంజీవి కలిసి ఓ చిత్రంలో నటిస్తారని ఓ, గొప్ప ప్రచారం జరిగింది. ఏ కారణాల వల్లనో ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వెంకీ నటించిన 'దేవీపుత్రుడు', చిరు నటించిన 'మృగరాజు' విడుదలై విజయవంతంగా నడుస్తున్నాయి. కానీ ఇద్దరూ కలిసి నటిస్తే అభిమానుల స్పందన ఎలాగుంటుంది? అనుకుంటే, ఇద్దరిలో ఏ ఒక్కరికీ తక్కువగా సీన్లుండకూడదు, పాటలుండకూడదు, అన్నీ సరిసమానంగా వుండితీరాలి. లేకపోతే హీరోలూరుకుంటారేమో కానీ, వారి అభిమానులు మాత్రం ఎంతమాత్రం ఊరుకోరు! అందువల్ల ఆ ఇద్దరూ కలిసి నటించేందుకు తప్పకుండా వారికి అభిమానుల మధ్య వున్న ఇమేజే కారణమని సినీపండితులనుకుంటున్నారు. ఇలా బాలీవుడ్‌లో వుండదు. ఆ స్థాయికి మనం చేరగలమంటారా?

ఎన్.





"నిన్న నేను ప్రీపెయిడ్ గోల్డుకూపను కొన్నాను. థవుజండ్ ఫయివ్‌ది.."

"యస్ మేడం..."

"యాక్టివేషన్ తరువాత రికార్డెడ్ మెసేజ్.. బ్యాలన్స్ అయిదొందలుందంటున్నారు. కొనకముందు పర్టిక్యులర్స్ అడిగితే మీరు అయిదొందలు యాక్టివేషను.. అయిదొందలు టాక్‌టైం.. మొత్తం వెయ్యి కూపను కొనాలన్నారు..."

"జస్టె మోమెంట్ ప్లీజ్. కేన్ అయ్ హేవ్ యువర్ సెల్ నంబర్ మేడం?"

......

"అనసూయ... నంబర్ 46910.. రైట్"

"అవును"

"ఫర్ హౌమచ్ యుహేవ్ పర్చేస్డ్ ద కూపవ్?"

"థవుజండ్ ఫయివ్! ఫ్రమ్ ట్రాన్స్ వరల్డ్ టి నగర్.."

"ఓ..కె.. ప్రీ పెయిడ్ గోల్డ్ రైట్?"

"అవును."

"వాట్ దేహేవ్ టోల్డ్ ఈజ్ కరెక్ట్ మేడం! యుహేవ్ ఎ బ్యాలన్స్ ఆఫ్ ఫయివ్ హండ్రెడ్ దటీజ్ యువర్ టాక్ టైం! అండ్ యు ఆర్ ఛార్జ్‌డ్ రూపీస్ థవుజండ్ టువార్డ్స్ యాక్టివేషన్."

"కానీ కొనక ముందు యాక్టివేషన్‌కి అయిదొందలే అన్నారు? పదిహేనొందల కూపనుకి మరి టాక్ టైం వెయ్యి వుండాలి కదా! అయిదొందల టాక్ టైంకి వాలిడిటీ పిరియడ్ 30 రోజులన్నారు. ఆ తరువాత అయిదొందల కూపనుతో రీచార్జ్ చేసుకోవాలన్నారు. నాకు కరెక్టు పర్టిక్యులర్స్ టారిఫ్ ప్లేను కావాలి."

"సారీ మేడం. ఇప్పుడు యస్‌టిడి రీచార్జింగ్ కూపన్లు థవుజండ్‌కే వున్నాయి. వాలిడిటీ విల్బీ ఫర్ థర్టీ డేస్! ఆఫ్టర్‌వార్డ్స్ యు మే హేవ్ టు పర్చేస్ థవుజండ్ రూపీస్ కూపన్ ఎగైన్."

"అదేంటి? ఇప్పుడేగా పదిహేనొందల కూపనుకి వెయ్యి యాక్టివేషన్ మిగతా అయిదొందలు టాక్ టైంకి అన్నది."

"యు మైట్ హేవ్ హర్ట్ ఇట్ రాంగ్ మేడం.. అయిదొందలు యాక్టివేషన్‌కి వెయ్యి టాక్ టైం వుంటుంది. దేర్ ఆఫ్టర్ యు మే హేవ్ టు పర్చేజ్ ఎ థవుజండ్ రూపీస్ కూపన్ ఓన్లీ ఫర్ ఎ స్పీడ్ ఎండ్ అయ్యూష్టి. ఫయివ్ హండ్రెడ్ కూపన్స్ ఆర్ నాట్ అవేలబుల్ నౌ."

"వై డోన్ట్ యు ప్రొవైడ్ ఫుల్ పర్టిక్యులర్స్ విత్ టారిఫ్ ప్లాన్ ఇన్ రైటింగ్? ఒకసారి అవుట్‌గోయింగ్ ఫోర్ ఇంకమింగ్ టు విత్ డివోటి.. చార్జెస్ అంటున్నారు... ఇప్పుడు అవుట్ గోయింగ్ ఎయిట్ అండ్ ఇన్ కమింగ్ ఫోర్ అంటారు. రేపు మరో రేటు చెప్తారేమో.. ఎలా నమ్మాలి!"

"సారీ మేడం. వియ్ ఆర్ హెల్ప్‌లెస్. ఆల్

మోస్ట్ ఎవ్విరీమంత్ టారిఫ్ ప్లాన్లు మారిపోతు న్నాయ్. అందుకే ఎవరూ ప్రింటెడ్ మెటీరియల్ యివ్వడం లేదు.."

"..."

"ఓ.కే... మేడం! థ్యాంక్యూ ఫర్ కాలింగ్.."

"పోరాటానికి మరో మెట్టు ఎక్కిందో దిగిందో గాని మెదడుకు మాత్రం మరింత మేత! ముందు ముందు కార్యాచరణ యోజనకి కడుపుకింత మేత అవసరం... గొణుక్కుంటూ యింటిముఖం పట్టింది...

ఎదురుగా వచ్చిన బస్సెక్కి "వెలాబెరి వన్.." అంది రొటీన్‌గా.

"ఇది చెల్లదూ. మరోటివ్వండి!"

"ఏది చెల్లదూ?"

"ఈ అయిదురూపాయల కాయినమ్మా. వేరే దివ్వు."

"అయిదు రూపాయిల కాయిన్ చెల్లకపోవటం ఏమిటి? లేకుంటే నీకేమైనా కలొచ్చిందా చెల్లటం లేదని?"

"ఏంటమ్మోయ్! ఒకసారి చెప్తే అర్థం చేసుకోవాల..."

"ఏంటయ్యా అర్థం చేసుకు నేది... ఇంతకుముందే సెంట్ర ల్నించి టీనగర్‌కి వచ్చే బస్సు కండక్టరిచ్చింది. చెల్లని కాయిను నాకెందుకిచ్చినట్టు?"

"నాకు తెలవదు ఇది మాత్రం చెల్లదు. ఇదుగో టికెట్టు... మూడు రూపాయ లియ్యి."

"నా దగ్గర వేరే చిల్లర లేదు."

"లేకపోతే దిగవమ్మా!"

"ఎందుకు దిగాలి? ఇది మంచి కాయినే."

"అయ్యోయ్యో! కాదంటే వినవేంటమ్మ... ఇదుగో చూడు ఇదీ అయిదు రూపాయల కాయినంటే! నీ దగ్గర వున్నది కాస్త చిన్నగ.. కాస్త మందంగా వుంది. బాగా చూడు. అర్థమవుతుంది."

"చూసేదేం లేదు. ఇది చెల్లకపోతే దొంగ కాయిన్ నా కంట గట్టినందుకు తప్పనిస రిగా పోలీసులకి రిపోర్టు చేయాల్సిందే.. తీసుకెళ్లు.."

"దిగమ్మా దిగు. ఆడ కూతురువని చూస్తుంటే విన కపోతున్నావ్.. వెళ్లాలంటే నువ్వెళ్లు. బస్సు దిగు

## మా పాట్లు మావి!

అంతమరి. ఒకరి గొడవ రెండోవారికి ఎందుకు పడుతుంది? సంక్రాంతి పండుగ వస్తుందంటే అందరికీ సంబరాలే. పండుగ అని కాదు. సరికొత్త చిత్రాలు విడుదలవుతాయని. తమిళనాడులో రజనీకాంత్, కమలహాసన్ వంటి పెద్దహీరోలు లేకపోయినా కొన్నిచిత్రాలు విడుదలయ్యాయి. వాటికి పోటీకూడా బాగానే వుందంటున్నారు. వాటిలో ఏది భారీవిజయం సాధిస్తుందా అని తమిళజనం కంటే తెలుగు నిర్మాతలే ఎక్కువగా ఎదురుచూస్తున్నారట. ఇదేమిటి అనుకుంటున్నారా? అవునుమరి. ఏ చిత్రం విజయవంతమైతే, దాని హక్కులు కొనేసుకోవటానికి మన నిర్మాతలు డబ్బుసంచులతో సిద్ధంగా వున్నారట.

అంటే ఈ ఏడాదీ కూడా సొంతచిత్రాలు కాక ఇతరభాషాచిత్రాలేనా?

ఎస్.



ముందు."

"దిగను. గొడవ చేశావంటే నీమీద రిపోర్టు చేస్తాను."

"చేస్కోవమ్మా! యాడదో తెచ్చి యవ్వారం చేస్తన్నవ్!"

"యవ్వారం నాది కాదు! నీది! చెల్లని కాయిను నాకివ్వడం తప్పు ఇది మంచిదే. నాకు తెల్సు. కావాలని గొడవ పెట్టుకుంటున్నది నువ్వు. నువ్వు రాసివ్వు ఇది చెల్లదు అందుకని వేరేది యివ్వమని..

ఇదుగో .. వీళ్లంతా సాక్షులు. అప్పుడు దిగు తాను..."

"నేనెందుకు రాసియ్యాలె? నేనివ్వను."

"అలా అయితే నేనూ దిగను. తీసుకెళ్లు పోలీస్ స్టేషన్‌కి. అక్కడ తేల్చుకుందాం!"

"దిగవమ్మా దిగు!"

"దిగనంటున్నా కదా..."

"ఏమిటండీ...ఆడవారయ్యుండీ ఈ వాదం?" వృద్ధుడి ఉవాచ.

"వేరే యిచ్చి టికట్టు కొనుక్కోవచ్చు గదా! గొడవెందుకూ?" సన్నటి ఆడగొంతు.

"మీ ఒక్కరివల్ల ఎంతమందికి యిబ్బందో చూడండి. అందరికీ ఆఫీసులకి ఆలస్యం అవు తోంది...!"

'అవును'.. కోరస్.

'అవును" కోరస్.

చివ్వరి వరసనుంచి సన్నటి ఈల...

'యే ధర్తీ... యెక్ దుల్హాన్....

దుల్హాన్ కే మాథేపె బిందియా...!

యే మేరా ఇండియా!

అయ్ లవ్ మై ఇండియా!"

సన్నటి దరువు... వెక్కిరింతతో కూడిన చూపులు... అల్లరి నవ్వులు!

"నిజమే. ఇదే మన భారతం! మనం స్వయంగా అనుభవించేవరకు ఏం మాట్లాడం. ఇంకా చెప్పాలంటే అసలు మాట్లాడం... సిగ్గుపడా ల్సిన విషయం!"

భుజం మీద సాంత్వనతో కూడిన స్పర్శ.. తిరిగి చూసింది.

"చూడమ్మా! పెద్దవాడిని చెబుతున్నాను. విను. అనవసరంగా గొడవెందుకు?ఒక్కరు నిలదీ యడం వల్ల సమాజం మారదు. చదువుకున్నదాన్లా వున్నావు. గోటితో పోయేదానికింత గొడవెం దుకూ?..."

"అంతేలేండి. మీ గుండె కూడా రగిలిపోతేనే మీరూ అంటారు..."

"పోనివ్వమన్నాను కదా! నేనిస్తాను తీసుకోవయ్యా ఆమె టికెట్టు డబ్బు. ఇక వాదించ కమ్మా! పోనీవోయ్!"

నిజమే

యహ్ హై మేరా ఇండియా!

వతన్ మేరా ఇండియా!

కరమ్ మేరా ఇండియా!

కరమ్ మేరా ఇండియా! ●

